తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ప్రజల అభివృద్ధే సీఎం జగన్ ఆకాంక్ష : మంత్రి పెద్దిరెడ్డి



కల్లూరు,జనవరి 31 ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రజల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని రాష్ట్ర విద్యుత్ అటవీ,పర్యావరణ శాఖల మం త్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.మంగళవారం పులిచెర్ల మండలం లోని ఎల్లంకివారిపల్లె, పోశంవారిపల్లె, కొమ్మిరెడ్డిగారిపల్లె, కావేటిగారిపల్లె పంచాయతీలలో ఆయన పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈపర్యటనలో ఆయన విరూపాక్షమ్మగుడి వద్ద రూ.5లక్షల విలువచేసే తాగునీటి శుద్ధిజల యంత్రాలను ఆయన ప్రారంభించారు. దిన్నెపాటి హరిజన వాడ వద్దరూ. 10లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు, కావేటిగారి పల్లె వద్ద రూ.17.50 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్,రూ.21.80లక్షలతో నిర్మించిన ఆర్‌బీకేలను ఆయన ప్రారంభించారు. కల్లూరులో జడ్పీ అధితి గృహాన్ని మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో ప్రతిసంవత్సరం రెండు పర్యాయాలు పల్లెబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కరోనా కారణంగా గతరెండేళ్లు నిర్వహించలేదన్నారు. సీఎంగా జగన్‌మోహనరెడ్డి ప్రమాణ స్వీకారంచేశాక ఇప్పటి వరకు ప్రతి గ్రామంలో మహిళలు సంతోషంగా ఏచీకూ చింతా లేకుండా జీవిస్తున్నారని తమకు అందుతున్న ప్రతి పథకం తమ కుటుంబ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడు తోందని చెప్పారు. కార్యక్రమంలో తితిదే బోర్డు మెంబర్ పోకల అశోక్‌కుమార్, జడ్పీ సీఈఓ ప్రభాకరరెడ్డి, పులిచెర్ల మార్కెట్ యార్డ్ చైర్మెన్ నాగరాజు, జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మెన్ మురళీమోహన్‌రెడ్డి, అటవీశాఖ మాజీ డైరెక్టర్ వల్లివేడు పృద్విరెడ్డి, తహశీల్దారు అమరనాద్, ఎంపీడీఓ సుగుణమ్మ, ఎంపీపీ సురేంద్రనాధరెడ్డి, జడ్పీటీసీ మురళీధర్, రెడ్డీశ్వరరెడ్డి, సచివాలయాల కన్వీనర మూర్వత్‌భాషా, ఆయా గ్రామాల సర్పంచిలు, ఎంపీటీసీలు,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పులికాట్ తీరప్రాంతంపై ...
# సమగ్ర అధ్యయనం

**- శ్రీహరికోట, సమీప దీవులు, పల్లెల్లో పర్యటించిన కేంద్ర బృందం**
**- యానాదుల, జాలర్ల జీవన విధానంపై దృష్టి**



పులికాట్ తీరంలో పర్యటించిన కేంద్రబృందం సభ్యులు

తడ, జనవరి 31 ప్రభాతవార్త : పులికాట్ సరస్సు తీరప్రాంతంపై కేంద్ర బృందం సమగ్ర అధ్యయనం చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ బృందం శ్రీహరికోటతో పాటు సమీప దీవులు, కుప్పాలు, పల్లెల్లో నివసించే వారితో ముఖాముఖి సమావేశమైంది. రెండు ప్రత్యేక బస్సుల్లో 40 మంది వరకు ఈ బృందం సభ్యులు ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల నుంచి తరలివచ్చారు. శ్రీహరికోట సమీపంలోని అటకానితిప్పలో పర్యావరణ విజ్ఞాన కేంద్రం పరిశీలించారు. అక్కడ శ్రీహరికోటలో కొన్ని దశాబ్దాలుగా నివాసమున్న చల్లా యానాదులతో మాట్లాడారు. గిరిజనులకు చెందిన ఒక తెగవారు పులికాట్ సరస్సుపై ఆధారపడి మత్స్యసంపద వేటాడుకొని ఏ విధంగా మనుగడ సాగిస్తున్నారో తెలుసు కున్నారు. అనంతరం పర్యావరణ పరిస్థితుల గురించి స్థానికులతో మాట్లాడారు. ఈ విజ్ఞాన కేంద్రం వద్ద ఉన్న పక్షుల నమూనాలు, విదేశీ వలస విహంగాల రాకపోకల వివరాలను అధ్యయనం చేశారు. సూళ్లూరుపేట మండలంలోని పేర్నాడు, కొరిడి, దామరాయ తదితర దీవులకు వెళ్లి అక్కడ ప్రజలతో ముఖాముఖి జరిపారు. ఈ ప్రాంతాల్లో వన్యప్రాణిని కాపాడుకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఊటకుంటలను పరిశీలించారు. ఆ తర్వాత ఈ బృందం తడ మండలం భీములవారిపాలెం పడవల రేవుకు చేరుకుంది. ఇక్కడి నుంచి ప్రత్యేక పడవలపై చుట్టూ ఉప్పునీళ్లతో నిండిన ఇరకం దీవిలో పర్యటించింది. దీవులు, జాలర్ల కుప్పాలలో జీవన పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఈ బృందం ప్రత్యామ్నాయ ఆదాయ వనరుల గురించి కూడా ఆరా తీసింది. పులికాట్ సరస్సులో విస్తారంగా దొరికే చేపలు, రొయ్యలు, పీతలు వంటివి పట్టుకొని విక్రయించుకోవడం కాకుండా ఈ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ వనరులు, అందుకు తగిన నీటి వనరుల గురించి కూడా తెలుసుకున్నారు. ఈ బృందంలో ఐఎఫ్ఎస్ అధికారి, రాష్ట్ర అటవీశాఖ చీఫ్ సెక్రటరి పివి చలపతిరావు, తిరుపతి స్క్వాడ్ డిఎఫ్ఓ శివకుమార్, సూళ్లూరుపేట డిఎఫ్ఓ శామ్యూల్, పలువురు రేంజ్ అధికారులు, సూళ్లూరుపేట వన్యమృగ సంరక్షణ శాఖ సిబ్బంది ఉన్నారు.

## జగన్ పాలనలో...
# కార్పొరేషన్ల నిధులు స్వాహా

**-అక్రమార్జనలో పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడా బిజీ**
**-టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్**



పాదయాత్రలో ప్రసంగిస్తున్న నారా లోకేష్

పలమనేరు/బైరెడ్డిపల్లె,జనవరి 31 ప్రభాతవార్త: జగన్ పాలనలో బిసి నిధులు స్వాహా చేశారని, ఏ ఒక్క కార్పొరేషన్‌లలో నిధులు లేవని, ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం బిసిలను ఎలా ఆదుకుంటుందని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రభుత్వని ప్రశ్నించారు. అధిష్టానం రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులను తాకట్టులు పెడుతుంటే ఎమ్మెల్యేలు స్థానికంగా అక్రమాలు చేస్తు సొమ్ము చేసుకుంటు న్నారని, స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడా ఇసుక అక్రమ రవాణాలు, భూకబ్జాలు, మైనింగ్‌లు చేస్తు ఆయన స్వలాభం చూసుకుంటు న్నారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడపై నారా లోకేష్ నిప్పులు చెరిగారు. యువగళం పాదయాత్రలో భాగంగా 5వ రోజు మంగళవారం చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం లోని బైరెడ్డిపల్లె మండలానికి ఆయన చేరుకున్నారు. కృష్ణాపురం టోల్ గేట్ విడిది కేంద్రం నుండి పాదయాత్రను నారా లోకేష్ ప్రారంభించారు. దారి పొడవున టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు బ్రహ్మరథ పట్టారు. కస్తూరు నగర్‌క్రాస్ వద్ద గౌడ సామాజికవర్గం వారితో సమావేశం,బైరెడ్డిపల్లె మండలం కైగల్ గ్రామం వద్ద యాదవ సామాజికవర్గ ప్రతినిధులతో భేటీ, దేవదొడ్డి గ్రామంలో కురుబ,కురువ సామాజికవర్గం వారితో ముఖాముఖి, బైరెడ్డిపల్లె పట్టణంలోని రాయల్ మహల్‌లో బిసి కమ్యూనిటీ సమావేశాలతో మండలంలో ఆయన పాదయాత్ర కొనసాగింది. స్థానిక ఎమ్మెల్యే వెంకటే గౌడాపై నారా లోకేష్ నిప్పులు చరిగారు. నియోజకవర్గ అభివృద్ధి మరచి స్థానిక ఎమ్మెల్యే మైనింగ్‌లు, భూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణాలు చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గాని అభివృద్ధి చేస్తున్నామంటు ఆయన అధికారం అడ్డంపెట్టుకుని సోంత లాభాలు చూసుకుంటున్నారన్నారు. పలమనేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు టిడిపి హయాంలో తీసుకువస్తే ఆ పనులను ప్రస్తుత ఎమ్మెల్యే తీసుకువచ్చినట్లు చొప్పుకోవడం సరికాదన్నారు.వచ్చే ఎన్నికలలో ప్రజలు ఆయనకు తగిన గుణపాటం చొప్పాలని పిలుపునిచ్చారు.

**జగన్ పాలనలో బిసి నిధులు స్వాహా!**

బైరెడ్డిపల్లె మండలంలో బిసి సంఘం ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో బిసి నిధులు స్వాహా చేశారని విమర్శించారు. ఇప్పటి వరకు ఎటుంటి నోటిఫికేషన్లు ప్రకటించని ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను ఎలా పరిష్కరిస్తుందన్న విషయం ముఖ్యమంత్రి తెలపాలని కోరారు.వైకాపాలో కులవృత్తి చేస్తున్న వారికి ఇప్పటి వరకు ఎటువంటి ప్రోత్సహకాలు అందని పరిస్థితి ఉందని, వైకాపాలో కుమ్మర కులస్తు లకు సబ్సిడీ,పనిముట్లు అందించిన దాకలలేదని పేర్కొన్నారు. బిసిలను అభివృద్ధి చేస్తారని నమ్మి బిసిలు వైకాపా దగ్గర మోసపోయారని, వైకాపా ప్రభుత్వ ఇప్పటికైన బిసి కళాకారులను ఆదుకోవాలని సూచించారు. బిసిల కార్పో రేషన్‌ల ఏర్పాటు,వడ్డెర సోదరు లకు మైనింగ్‌లో హక్కు కల్పన,బిసిలకు వడ్డీ లేని రుణాలు కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుంద న్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే స్థానికంగా జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**కురబల సంక్షేమం టిడిపితోనే సాధ్యం:**



నారా లోకేష్‌తో కరచాలనం చేస్తున్న ప్రజలు

కురబల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని నారా లోకేష్ పేర్కొన్నారు.కురబ సామాజిక వర్గ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ బిసిలకు నిజమైన స్వతంత్ర్యం 1983లో టిడిపి గెలుపొందిన తరువాతే వచ్చిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు రిజర్వేషన్లు ఇచ్చింది,కురబ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టిడిపినేనన్నారు. టిడిపి హయాంలో 90శాతం సబ్సిడీతో 10లక్షల వరకు రుణాలు మంజూరు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.

# కుప్పం మున్సిపల్ సమావేశంలో...
# రచ్చ రచ్చ!

**- చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సమక్షంలోనే రిజిస్టర్ చించేసిన కౌన్సిలర్ మునిరాజు - వైఎస్సార్సీ కౌన్సిలర్లే ప్రతిపక్ష సభ్యుల పాత్ర.. షోకాజ్ నోటీసులు !!**

కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త : కుప్పం మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశం రచ్చరచ్చగా సాగింది. అయితే ఇక్కడ రచ్చ జరిగింది అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ల మధ్య కాదు. ఏకంగా అధికార పార్టీ కౌన్సిలర్లే ప్రతిపక్ష పాత్ర పోషించారు. ఓ కౌన్సిలర్ ఏకంగా సమావేశపు హాజరు రిజిస్టర్‌ను సాక్షాత్తూ చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్ సమక్షంలోనే చించేసి గందరగోళం సృష్టించారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. మంగళ వారం కుప్పం మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశానికి చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమా వేశంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి, బిల్లుల చెల్లింపులకు సంబంధించి అజెండా రూపొందించారు. కాగా గత అనుభవాల దృష్ట్యా పాత్రికేయులను సమా వేశంలోకి అనుమతించలేదు. ఇదిలా ఉండగా సమావేశం ఆరంభంలోనే కొంత మంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో పనులు జరగడం లేదని సమావేశంలో ప్రస్తావించిన సమస్యలకు పరిష్కారం లభించడం లేదని కమీషనర్ రవిరెడ్డిని ప్రశ్నించారని సమాచారం. అనంతరం మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇదివరకే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కేటాయించిన 66 కోట్లతో పలు వార్డుల్లో పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నట్లు తెలిసింది. అనంతరం వైఎస్సార్సీ సభ్యులు మున్సి పాలిటీకి వచ్చే జనరల్ ఫండ్ (సాధారణ పన్నుల రుసుం) వ్యవహారంగా కమీషనర్ రవిరెడ్డితో వాగ్వివాదంకు దిగారని సమాచారం. ఏడాది కాలం పూర్తయినా తమ వార్డుల్లో పనులు జరగడం లేదని అధికార వైఎస్సార్సీ సభ్యులే సమావేశంలో పేర్కొన్నట్లు తెలిసింది. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు కూడా దీనిపై స్పందించాలని కొంతమంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు సమావేశంలో వారిని కోరినట్లు సమాచారం. అయితే తమ వార్డుల్లో తమకు అభివృద్ధి పనులు జరగాలని వారు పేర్కొన్నట్లు తెలిసింది. ఇదే సమయంలో వైఎస్సార్సీకి చెందిన రెండవ వార్డు కౌన్సిలర్ మునిరాజు సమావేశపు హాజరు రిజిస్టర్‌ను చించి కిందపడేసి నట్లు సమాచారం. దీంతో ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డా॥సుధీర్‌లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమా వేశంలో ఇలా ప్రవర్తించడం సబబు కాదని పేర్కొన్నారు. దీంతో మున్సిపల్ సమావేశం గందరగోళ ంగా మారింది. ఇదిలా ఉండగా సమావేశంలో రిజిస్టరు చించేసిన కౌన్సిలర్ మునిరాజుకు ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డా॥ సుధీర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు షోకాజ్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిసింది. కాగా రెండు రోజుల క్రితమై అధికార పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించారని సమాచారం. ఏది ఏమైనా కుప్పం మున్సిపల్ సమావేశంలో మరోసారి అధికారపార్టీలోని వర్గవిబేధాలు బహిర్గతం కావడం గమనార్హం. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు మునస్వామి, హాఫీజ్ పాల్గొన్నారు.



వైకాపా కౌన్సిలర్ మునిరాజు చించేసిన రిజిస్టర్ పేపర్లు

# సంక్షేమ పథకాలతోనే పేద ప్రజలు అభివృద్ధి

**- రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా**



కరపత్రాలను పంపిణి చేస్తున్న దృశ్యం

నిండ్ర,జనవరి 31 ప్రభాతవార్త : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసినప్పుడే ప్రతి పేదవాడు అబివృద్ధి చెందుతారని పర్యాటకశాఖా మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. మంగళవారం మండ లంలోని కావనూరు, పియస్ కండ్రిగ గ్రామ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటకశాఖామంత్రి ఆర్‌కె రోజా ప్రభుత్వ లబ్ధిదారులకు కరపత్రాన్ని పంపిణి చేసారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మి ఓటువేసిన వారికి వేయని వారికి ప్రతి ఒక్కరికి వివిధ పథకాల రుపంలో సహాయం అందజేస్తున్నరని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన 600 వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసారని విమర్శించినారు.వైకాపా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలలో 98శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు.విద్యార్థుల భవిషత్ దృష్టిలో వుంచుకొని విద్యాభివృద్ధి కోసం నాడు నేడు,జగనన్న గోరుముద్ద, వంటి పథకాలతో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు అమరేంద్ర బాబు, యంపిడిఓ వేణు, యంపిపి దీపాజలంధర్‌రాజు, మండల వైకాపా కన్వీనర్ వేణురాజు, సింగల్ విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, రాష్ట్ర వైకాపా యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,కో ఆప్షన్ మెంబరు అనిల్,యంపిటిసి విజేష్,నిండ్ర సర్పంచ్‌లు వసంత్ బాబురెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య నాయకులు మేరీ జయ రామ్, మహేష్, గిరి, తోయజాక్షి, వీరయ్యనాయుడు, సంపత్‌కుమార్, నామదేవిరెడ్డి, రాము తదితరులు పాల్గోన్నారు.

## జగనన్న చేపడుతున్న మహాయజ్ఞం...
# మీ భూమి.. మా హామి

**-ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి**



తిరుపతి కార్పొరేషన్, జనవరి 31 ప్రభాతవార్త : మీ భూమి మా హామి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం మహా యజ్ఞం అని ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మీ భూమి మీ హామి భూ రక్షా పథకం పై తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో తిరుపతి నగర పాలక సంస్థ ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరికృష్ణ, డిప్యూటీ మేయర్‌లు భూమన అభినయ రెడ్డి, ముద్రనారాయణలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వంద సంవత్సరాల తరువాత పట్టణ ప్రాంతాలలో స్థిరాస్తుల సర్వే చేయించాలని వైఎస్ఆర్ జగన్‌మోహన్ రెడ్డి శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం అమలు కోసం చేపడుతున్నారని తెలిపారు. ఎప్పుడో బ్రిటిష్ వారి హయాంలో భూమికి సంబంధించిన సర్వేలు జరిగి ఉంటే వాటినే ప్రాతిపదికగా ఇప్పటి వరకు ప్రామాణికంగా తీసుకుని ప్రభుత్వాలు రెవెన్యూ రికార్డులు అన్ని కూడా దానిపైనే ఆధారం చేసుకుని నడవడం జరిగిందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అయిన తర్వాత నూరేళ్ల తరువాత మళ్లీ రాష్ట్రంలో ఉన్నటువంటి భూమి అంతటిని రీసర్వే చేయించి ఎక్కడ ఏ చిన్న లొసుగులు లేకుండా ఎవరెవరికి వారి సొంత ఆస్తులు ఎంత ఉన్నాయో, ప్రభుత్వ భూమి ఏదైతే ఉన్నదో అనేక రకాలుగా ఉన్నటువంటి భూములన్నిటిని కూడా సర్వే చేయించి శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం జగనన్న పేరు మీద చేపట్టడం జరిగిందన్నారు. ఎలాంటి వివాదాలకు చోటు ఇవ్వకుండా ఒకసారి పట్టా ఇచ్చిన తర్వాత మళ్లీ మరొకరు దానిని క్లైమ్ చేసుకొని చాలా వరకు వివాదాలు రేపట్టకుండా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా మరీ వివాదాలు అతి ఎక్కువగా ఉండేటువంటి పట్టణ ప్రాంతాలకు మరింత ఉపయోగపడే విధంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డా. శిరీష, కమిషనర్ హరికృష్ణ మాట్లాడుతూ సమగ్ర రీ సర్వే ద్వారా రెవెన్యూ రికార్డుల వివరాలు డిజిటల్ రూపంలో భూ కమతం, పట్టణ సర్వే పటం, రీ సర్వే ల్యాండ్ రిజిస్టర్, పట్టణసర్వే సటం, 1బి రిజిస్టర్, శాశ్వత భూ హక్కు పత్రములు తయారు చేయబడిన సమగ్ర రీసర్వే చేయు విధానం, ఇందువలన కలుగు ప్రయోజనాలను ప్రతి స్థిరాస్తిదారునికి తెలియజేయడానికి వార్డు సభలను ఏర్పాటు చేయడం, సర్వే విధి విధానాలు, సర్వే ప్రయోజనాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

# రబీ సాగు విస్తీర్ణం పెంపుకు చర్యలు

**- లాభసాటి వ్యవసాయంపై రైతులకు అవగాహన - చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం - కలెక్టర్ హరినారాయణన్**



వ్యవసాయ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త: జిల్లాలో రబీ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం పెంచడానికి వ్యవసాయ అధికారులు ప్రణాళికలు రచించి అమలు చేయాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ హరినారాయణన్ జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణతో కలిసి వ్యవసాయ శాఖ ఎడిలు, ఇతర సంబంధిత అధికారులతో రబీ సాగు విస్తీర్ణం, చిరు ధాన్యాల సాగు, పొలంబడి తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రబీ సాగు సాధారణ విస్తీర్ణం 29 వేల హెక్టార్లు కాగా ప్రస్తుతం 14 వేల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు వుందన్నారు. మిగిలిన సాగు విస్తీర్ణం అవకాశం వున్న వ్యవసాయ బావుల పొలాల్లో చేపట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పొలంబడి కార్యక్రమంలో శిక్షణ పొందిన రైతులు వారి పొలాల్లో అమలు చేసుకొనేలా వారిని ప్రోత్సహించాలన్నారు. చిరుధాన్యాల సాగుపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా రైతు శిక్షణా కేంద్రం ద్వారా రైతులకు జరిగే శిక్షణా కార్యక్రమాల్లో చిరుధాన్యాలు, వేరుసెనగ, ఇతర పంటల సాగుకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్‌లో జిల్లా అగ్రస్థానంలో వుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతు భరోసా కేంద్రాల నుండి పక్కాగా పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి రైతులకు లాభసాటి వ్యవసాయంపై అవగాహన పెంచాలన్నారు. రైతులకు ఎదైనా అనుమానాలు వుంటే వాటిని శాస్త్రవేత్తల ద్వారా పరిష్కుచించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మరళీకృష్ణ కలెక్టర్‌కు వివరిస్తూ రబీ సీజన్‌లో రైతులకు 1,650 క్వింటాళ్ళ వేరుసెనగ, 42 క్వింటాళ్ళ మినుములు, 11 క్వింటాళ్ళ పెసలు, 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేశామని వివరించారు.

## ఏకంలో.. భక్త జనం
# నేటితో ముగియనున్న కల్కి దర్శనాలు



దర్శనాలకు వచ్చిన భక్తులు

శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త : ఏకం భక్త జనమయంగా మారింది. వారం రోజుల పాటు దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులు విఐపిలు, సినిమా నటులు, రాజకీయ నాయకులకు దర్శనమిచ్చిన 'అమ్మాభగవాన్ దర్శనాలు బుధ వారం మధ్యాహ్నం 12గంటలకు ముగుస్తుంది. దాంతో భక్తులు బారులు తీరుతున్నారు. వారం రోజుల పాటు కనీసం ఐదారులక్షల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. మంగళవారం కర్నాటక, తమిళనాడు, తెలంగాణలకు చెందిన భక్తులకు దర్శన భాగ్యమిచ్చారు. ఇక్కడ సుదీర్ఘ కాలం తరువాత ఈ ఏడాది దర్శనం ఇచ్చారు. దాంతో లక్షలాది మంది భక్తులు బారులు తీరారు.

**వారం రోజుల పాటు శ్రీకాళహస్తి కిట కిట:**

శ్రీకాళహస్తి పట్టణం వారం రోజుల పాటు కల్కిభగవాన్ దర్శనాలకు వచ్చిన భక్తులతో కిట కిట లాడింది. వ్యాపారాలు బాగా జరిగాయి. ఆటోల వారికి పండగ వాతావరణం చోటు చేసుకుంది.కల్కి భగవాన్ అమ్మాభగవాన్ దర్శనాలకు వచ్చిన భక్తులు ఏకం స్థావరానికి చేరటానికి తిప్పలు పడ్డారు.ఆటోల వారు ఒక్కొక్క ఆటో డ్రాపింగ్‌కు వెయ్యి రూపాయలు తీసుకున్నారు. ఇలా వ్యాపారాలు పుంజుకున్నాయి. అంతేకాక ఏకం ఆలయం వద్ద ఓ వైపు విఐపిల తాకిడి మరో వైపు సాధారణ భకక్తులతో కిట కిట లాడింది.వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా మజిలి దుకాణాలు ఏర్పడ్డాయి. ఇక ఆర్‌టిసి సత్యవేడు, శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలు ప్రత్యేక బస్సులు నడిపారు. దేశ విదేశాల నుంచి వచ్చిన అతిధులకు ఏకం నిర్వాహాకులు బత్తల వల్లంలోని అతిథి గృహంలో బస సదుపాయం కల్పించారు.

**భోజన సదుపాయాలు:**

ఏకం ఆలయానికి వచ్చే భక్తుల కోసం ట్రస్టు నిర్వాహాకులు అన్ని రకాల వసతులు అందించారు. ఇక భోజనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. ఇక వచ్చిన భక్తులకు భద్రత కల్పించుటకు పోలీసులు విశేష సంఖ్యలో హాజరై కృషి చేసారు. డివైయస్‌పి జగదీష్ నాయక్, సిఐలు శ్రీనివాసులు, ఎస్ఐలు నాగార్జున్‌రెడ్డి రామాంజ నేయులు, ఎఎస్ఐలుపొన్నుస్వామి, షణ్ముగం, సిబ్బంది పాల్గొన్నారు.ఏర్పాట్లును కార్యనిర్వాహాకులు లోకా ఫౌండేషన్ నిర్వాహాకులు కృష్ణాజి,ఆచార్య ఆనందగిరిజి, వైస్ ప్రెసిడెంట్, లోకేష్‌దాసాజి, సునీల్‌జీ, ఉమాపతి దాసాజి, రుద్రదాసాజి, జి.రామమూర్తి దాసాజి, రమేష్‌దాసాజి పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. ఎప్పటి కప్పుడు తమ సిబ్బందితో చర్చించుకుంటూ ఏర్పాట్లు సమీక్షించుకున్నారు. వచ్చిన భక్తులకు సుదర్శన భాగ్యం కల్పించుటకు సంతో సమయ స్ఫూర్తితో వ్యవహారించారు.

# ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

## - పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ హరినారాయణన్ ఆదేశం

చిత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త:



గ్రామాలను పరిశుభ్రంగా వుంచి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అంటు వ్యాధులు ప్రబలకుండా పక్కాగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ హరినారాయణన్ గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి మంగళవారం కలెక్టర్ హరినారాయణన్ జిల్లా పంచాయతీ అధిధికారి లక్ష్మీ, డిపిఎంఓ షణ్ముగంలతో కలిసి ఇఓఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ మంచినీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసి మంచినీటి సరఫరాకు సంబంధించిన పైపులైన్ల లీకేజీ, చిన్న మరమ్మత్తులను చేపట్టాలన్నారు. గ్రీన్ అంబాసిడర్ల సహాయంతో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి దానిని ఆదాయ వనరుగా మార్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పన్నుల వసూళ్ళపై ఇఓఆర్డీలో పంచాయతీల వారీగా సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. కొత్తగా మంజూరైన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ కలెక్టర్‌తో మాట్లాడుతూ జిల్లాలో 697 గ్రామ పంచాయతీలు వుండగా 591 గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు వున్నాయని, మరో 97 కేంద్రాలు కొత్తగా మంజూరు అయ్యాయని, ఇందులో 69 పురోగతిలో వున్నాయని వివరించారు. అలాగే 18 వేల కేజీల వర్మీ కంపోస్ట్ అమ్మకం ద్వారా 68 వేల రూపాయలు, 8 వేల కేజీల డ్రైవేస్ట్ అమ్మకం ద్వారా 74 వేల రూపాయలు ఆదాయం లభించిందన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నారా లోకేష్ బహిరంగ సభ విజయవంతంకు పక్కా ప్రణాళిక

– జిడినెల్లూరు 'దేశం' సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు



పాలసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త:

జిడినెల్లూరు నియోజకవర్గ పరిధిలో ఫిబ్రవరి 9వ తేదీ జరుగనున్న జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ నారా లోకేష్ యువగళం పాదయాత్ర బహిరంగ సభను పక్కా ప్రణాళికతో విజయవంతం చేయాలని జిడినెల్లూరు నియోజకవర్గ 'దేశం' సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు అన్నారు. నారా లోకేష్ బహిరంగ సభ విజయవంతం చేయడానికి మంగళవారం పాలసముద్రం జిడినెల్లూరు తెలుగుదేశం కార్యాలయంలో ముందస్తు నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ 8వ తేదీ చిత్తూరులో యువగళం పూర్తి అవుతుందని 9వ తేదీ నారా లోకేష్ పాలసముద్రం మండలం ఆముదాల పంచాయతీ రంగాపురం క్రాస్ వద్ద జరిగే భారీ బహిరంగ సభకు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయడానికి నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, మబ్బు దేవనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాజేంద్రన్, ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, పార్లమెంటు కార్యదర్శి వాసునాయుడు, నాయకులు ఆరుళ్‌నాధన్, జగన్నాధ రాజు, సాంబశివన్, విజయకుమార్, సాయి, తంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీయే మనలక్ష్యం

సదుం, జనవరి 31 ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ సాధించడమే మన ఏకైక లక్ష్యం కావాలని పుంగనూరు నియోజకవర్గ వైకాపా పరిశీలకులు జింకావెంకటాచలపతి అన్నారు. మంగళవారం సదుంలో ఏర్పాటు చేసిన గృహ సారధుల పరిచయం కార్యక్రమంలో ఆయనముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీరును నియమించారన్నారు. వారికి తోడుగా పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు తెలిపేందుకు గృహసారథులను నియమించారన్నారు. దీనివల్ల ప్రతి కుటుంబానికి ప్రభుత్వం చేపట్టినకార్యక్రమాలు చేరుతాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి,ఎంపీపీ ఎల్లప్ప, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి,మండల జేసీస్ మరియు గృహసారధులకన్వీనర్ ప్రకాష్‌రెడ్డి, మంత్రి పిఏ మురళీకృష్ణారెడ్డి, కోఆప్షన్ మెంబరు ఇమ్రాన్, మాజీఎంపీపీ వెంకటస్వామి, ఊటుపల్లె, పాలమంద, బూరగమంద, రెడ్డివారిపల్లె, 79ఏ చింతమాకులపల్లె, మొరవపల్లెల సర్పంచిల శ్రీనివాసులురెడ్డి, మనోహరరెడ్డి, వెంకటరమన, హనుమంతురెడ్డి, మల్లికార్జుననాయుడు,జగన్నాధం, ఎంపీటీసీసభ్యులుమల్లికార్జున,స్వరూప,వార్డుసభ్యులు,మాజీవార్డుసభ్యులు,వైకాపానాయకులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జాతీయ కేంద్ర బృందం

కల్లూరు, జనవరి31 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న పథకాలు, అభివృద్ధిపై జిల్లాలో వివిధ ప్రాంతాలలో పర్యటించిన జాతీయ స్థాయి కేంద్ర బృందం సభ్యులు సత్యబెహె రా,శిశిర్‌సాహులు మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పులిచెర్ల మండలం చెన్నుపాటి వారిపల్లెలో కలిశారు. ఈసందర్భంగా మంత్రి వారిని సన్మానించారు. అనంతరం బృంద సభ్యులు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా నిరంతరం ప్రజలకు అధికారులు, సిబ్బంది అందుబాటులోఉంటున్నారని చెప్పారు. జిల్లాలో అభివృద్ధి బాగుందని ఇందుకుమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృషి చేశారని తెలిపారు. జిల్లాలో అదికారులు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్నారని అబినందించా రు. ఏపీలోఉన్న వ్యవస్థలు ఇతర రాష్ట్రాల్లో కూడా ఏర్పాటుచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు.

## ఇసుక అక్రమ రవాణా అడ్డుకట్టకు చర్యలు

– సచివాలయ సిబ్బందిపై తహసిల్దారు సీరియస్



పాలసముద్రం, జనవరి 31 ప్రభాతవార్త: పాలసముద్రం పంచాయతీ వనదుర్గాపురం పంచాయతీ పరిధిలో ఇసుక అక్రమ రవాణా జోరుగా జరుగుతుందని ఫిర్యాదులు అందుతున్నాయని ఇకపై ఇక్కడ ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకొంటామని తహసిల్దారు బాబు హెచ్చరించారు. తహసిల్దారు బాబు మంగళవారం వనదుర్గాపురం గ్రామ సచివాలయంను తనిఖీ చేశారు. వనదుర్గాపురం పంచాయతీ నుండి తమిళనాడుకు ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదులు వస్తున్నాయని, ఇక్కడ పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది ఏం చేస్తున్నారని నిలదీశారు.అలాగే వనదుర్గాపురం పంచాయతీలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు తహసిల్దారు బాబు స్థలంనుపరిశీలించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ నరసింహరాజు, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, మహిళా పోలీస్ సరిత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జయరాజ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టేలర్ స్కూల్ భూములు కాపాడండి

- ఎమ్మెల్సీ భరత్‌కు పూర్వవిద్యార్థుల వినతిపత్రం

కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త :



కుప్పం పట్టణంలో ఉన్న కోట్ల విలువ చేసే టేలర్ స్కూల్ భూములను ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని టేలర్ స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం తరపున గౌరవాధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందించారు. కుప్పంలోని టేలర్ స్కూల్ భూములను కొంతమంది ఆక్రమించేయత్నం జరుగుతోందన్నారు. లేబర్ ఆఫ్ లవ్ సొసైటీ పేరుతో 1980లో టేలర్ దంపతులు కుప్పం, శాంతిపురంలో భూములు కొనుగోలు చేసి విద్యాసంస్థలు ప్రారంభించారన్నారు. కుప్పం మున్సిపల్ పరిధి బేవనపల్లి సర్వే నెం 108/5లో ఉన్న 5.45 ఎకరాల భూములను కొంతమంది కొనుగోలు చేసినట్లు పేర్కొంటున్నారని ఇప్పుడు కొంతమంది ఆక్రమించి లే ఔట్ వేస్తున్నారన్నారు. తాము ఇదివరకే ఈవిషయంగా కోర్టును సైతం ఆశ్రయించామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమ లేఔట్లను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నేతలు మురళీమోహన్‌రెడ్డి, హఫీజ్, డా॥ సుదర్శన్, నాగార్జున, మునాఫ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాసంక్షేమంకు సిఎం జగనన్న పెద్దపీట : ఎమ్మెల్సీ



కుప్పం, జనవరి 31 ప్రభాతవార్త : మహిళల సంక్షేమానికి సిఎం జగనన్న పెద్దపీట వేస్తున్నారని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, కుప్పం మున్సిపల్ పరిశీలకులు నరేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలకే సిఎం జగనన్న ప్రాధాన్యత ఇస్తున్నారని మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టారన్నారు. అమ్మఒడి, ఆసరా, చేయూత, విద్యా, వసతి దీవెన తదితర పథకాలతో పాటు సున్నావడ్డీ రుణాలు, రుణమాఫీ చేస్తున్నారన్నారు. మహిళలు సిఎం జగనన్నకు అండగా నిలవాలని కోరారు. అలాగే మున్సిపల్ పరిధి వాలంటీర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వాలంటీర్లు వారధులన్నారు. వాలంటీర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, కౌన్సిలర్లు గణపతి, ఎంఆర్ సురేష్, మున్సిపల్ కో కన్వీనర్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌పీసీ ప్రోగ్రాం ద్వారా బెడ్ రీడన్ రోగులకు వైద్యసేవలు

తవణంపల్లె, జనవరి 31ప్రభాతవార్త:



ప్రభుత్వం వినూత్నంగా అమలు చేస్తున్న ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం ద్వారా మండలంలోని తెల్లగుండపల్లె గ్రామంలో మంగళవారం బెడ్ రీడన్ రోగులకు వైద్యసేవలను అందించారు. మండల వైద్యాధికారి డాక్టర్ దాత్రేయ చౌదరి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరిగి నడవలేని స్థితిలో వున్న రోగులకు వైద్యసేవలందించారు. అలాగే బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. దీనితో పాటు గర్భవతులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యంరెడ్డి ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## భావితరాలకు స్వచ్ఛమైన గాలి : కమీషనర్

చిత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త:

భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించాల్సిన బాధ్యత మనపై వుందని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ జె.అరుణ అన్నారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి, నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాపుకు హాజరైన కమీషనర్ డాక్టర్ జె.అరుణ దేశ వ్యాప్తంగా కర్బన ఉద్గారాలు అధికంగా వుండటం, ఆక్సిజన్ శాతం తక్కువగా వున్న నగరాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా గాలి నాణ్యత పెంపుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. చిత్తూరు నగర ప్రధాన కూడళ్ళలో పచ్చదనం పెంచడంతో పాటు వాటర్ ఫౌంటేన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిబి పర్యావరణ ఇంజనీర్ నరేంద్ర, శాస్త్రవేత్త సుధాకర్, ఎన్ఏఆర్ఎల్ టెక్నికల్ అడ్వయిజర్లు వికాస్‌సింగ్, హరీష్, ఎంఇ ధనలక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, డిఇలు, ఎఇలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, పరిశ్రమల శాఖ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లెలో ఫ్లెక్సీల రగడ!

–టిడిపి బ్యానర్‌లను ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

బైరెడ్డిపల్లె,జనవరి 31 ప్రభాతవార్త:

బైరెడ్డిపల్లెలో ఫ్లెక్సీల రగడ చోటు చేసుకుంది. టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా బైరెడ్డిపల్లె ఇండియన్ బ్యాంక్ వద్ద టిడిపి నాయకులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అయితే నారా లోకేష్ పాదయాత్ర ముగించుకుని బసచేయడానికి వెళ్ళిన అనంతరం సాయంత్రం టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తుల ధ్వంసం చేశారు.దీంతో అక్కడ ఉద్రిక్త వాతవరణ నెలకొంది.సంఘటన స్థలానికి టిడిపి నాయకులు చేరుకోగా వైకాపా కార్యర్తలు,టిడిపి కార్యర్తల వాగ్వాదం చోటుచేసుకుంది.దీంతో ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ వాతావరణం నెలకొంది.తక్షణం స్పందించిన పోలీసులు ఇరువర్గలను రాజీ చేయగా వ్యవహారం సద్దుమణిగింది.

## ప్రజల కష్టాలు తీర్చడానికే గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే



యాదమరి, జనవరి 31 ప్రభాతవార్త: క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను పరిశీలించి అక్కడికక్కడే వారి కష్టాలను పరిష్కరించాలనే లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. కొట్టాలం సాయినగర్‌లో మంగళవారం జడ్పీ వైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. పథకాలకు ఎవరైనా అర్హులైవుండి మంజూరు కాకుంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు పరిశీలించి మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శివరాం, తహిసిల్దారు చిట్టిబాబు, ఎంఇఓ రుక్మిణి, ఎఓ చరిత, పిఆర్ ఎఇ జయచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి రవీంద్ర, మాజీ జడ్పీటీసీ మనోహరన్, మాజీ ఎంపిపి రాధమ్మ, స్థానిక ఎంపిటిసీ పూజిత, సర్పంచ్ నదియా, నాయకులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి ఆదర్శవంతమైన ప్రజానేత

కోట,జనవరి 31 ప్రభాతవార్త :



దివంగత నాయకుడు నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డి ఆదర్శవంతమైన ప్రజానాయుకుడుని పలువురు నాయకులు కొనియాడారు. మంగళవారం నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి 34 వ వర్ధంతిని పురస్కరించుకొని కోటలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. నల్లపరెడ్డి సోదరులు కోట మండలానికి నాలుగు స్తంభాలుగా ఉండేవారిని పేర్కొన్నారు. సొదరులు రాజకీయంగా ఎదుగుదలకు గోపాల్ రెడ్డి కృషి చేశారని అన్నారు.ఈ 1983 ప్రాంతంలో తుపాన్ ,వరదలు వచ్చిన సమయంలో పేద ప్రజలను ఆదుకున్న మహానీయులని అన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న వివాదాలు ఏర్పడినప్పుడు ప్రజలు పోలీస్ స్టేషన్ చూట్టు తిరగకుండా గోపాల్ రెడ్డి ఇరు వర్గాలతో మాట్లాడి రాజీ చేసి పంపే వారని తెలిపారు.బాలసదన్‌లో విద్యార్దునులకు దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా కార్యదర్శి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్ రెడ్డి, యురటపల్లి మధుసూదన్ రెడ్డి, భాజపా సినియర్ నాయకుడు, పెల్లేటి గోపాల్ రెడ్డి, కోట సర్పంచ్, వెంకటరమణమ్మ, ఉప సర్పంచ్ ,గాధి భాస్కర్, శ్రీషిరిడి సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య, ఆవుల సుబ్బయ్య, ఎంపిటిసి సభ్యులు,షెక్. మోబిన్ భాష, తీగల సరేష్, మాజీ ఎంపిపి గుర్రం అశోక్ కుమార్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తడ యువకుని మృతి!

తడ, జనవరి 31 ప్రభాతవార్త :





తడ ఎస్సీ కాలనీకి చెందిన కాసారం దినేష్ (32) సోమవారం రాత్రి సూళ్లూరుపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. స్థానికంగా ఒక కార్యాలయం నడుపుతున్న దినేష్ ఇటీవల భార్యపిల్లలతో కలిసి సూళ్లూరుపేటలో నివాసం ఉంటున్నాడు. సోమవారం రాత్రి తడలో కార్యాలయం ముగిసిన వెంటనే మోటార్‌బైక్‌పై సూళ్లూరుపేటకు వెళుతుండగా హోలీక్రాస్ సర్కిల్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతతో అక్కడికక్కడే మృతిచెందాడు. దీనితో తడలో విషాదఛాయలు అలముకున్నాయి. సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిసివారిపాళెంలో పౌరహక్కుల దినోత్సవం

చిల్లకూరు జనవరి 31 ప్రభాతవార్త :



చిల్లకూరు మండలం లోని పారి చర్ల వారి పాళెంగ్రామంలోని ఎస్ టి కాలనీ నందు మంగళవారం ప్రతి నెల చివరి రోజు ఏదోఒక గ్రామంలో పౌరవ హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది.ఈక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం జడ్‌పిటిసి మన్నెం శ్రీనయ్య మాట్లాడుతు భారతీయ పౌరులు స్వేచ్ఛగా బ్రతకాలంటే కలిసి మెలసి ఉండాలన్నారు.హక్కుల గురించి తెలుసుకొని సమాజంలో జీవించడం మంచిదన్నారు.సంతోషంగా ఉంటే మన ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు.ప్రతి చిన్న విషయానికి గొడవలకు పోకుండా ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో డిటి కామేష్ ,ఎస్ఐ బి.గోపాల్,ఇరిగేషన్ ఏ.ఇ మునిరత్నం, ఏపిఒ గిరి,విఆర్ఓ గిద్దలూరు రమణయ్య గ్రామస్తులు పాల్గోన్నారు.

## బివిపాలెంలో ఇంటర్నల్ రోడ్లు వేయిస్తాం : ఎమ్మెల్యే

తడ, జనవరి 31 ప్రభాతవార్త :

తడ మండలం భీములవారిపాలెం పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఇంటర్నల్ రోడ్లు వేయిస్తామని సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు పాలకమండలి సభ్యుడు కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన భీములవారిపాలెంలో రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక కొత్తకుప్పం, రక్షణపురం ఎస్సీ కాలనీలలో పర్యటించారు. ఇంటర్నల్ రోడ్ల సమస్యను గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే కోటా నిధులతో ఇక్కడ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. తడ ప్రాంతంలో ఇప్పటిదాకా చేసిన అభివృద్ధి పనులు తన గడప గడపకు కార్యక్రమంలో స్వయంగా చూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు జగనన్న పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొళవి రఘురెడ్డి, జడ్పిటిసి ఇందుమతి, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, రమేష్, వైసీపీ నాయకులు మారంరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, కె.ఆర్ముగం, టి.కోదండం, ఆర్‌కె సుందరం, మురుగన్, కోడి ప్రకాష్, చంద్రారెడ్డి, రత్నం, రవిరెడ్డి, కె.శేఖర్‌బాబు, మునుస్వామిరెడ్డి, తహశీల్దార్ ఎస్.రామయ్య, ఎంపిడిఓ ఎవి మురళీకృష్ణ, హౌసింగ్, జలవనరులు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ జేఇలు సత్యనారాయణ, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, భవాని, పంచాయతీ కార్యదర్శి జాషువా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## పట్టుబడ్డ కర్నాటక మద్యం ధ్వంసం

బంగారుపాళ్యం, జనవరి 31 ప్రభాతవార్త:



బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడిన 10 లక్షల రూపాయల విలువైన కర్నాటక మద్యంను పోలీసులు ధ్వంసం చేశారు. 33 కేసుల్లో అక్రమంగా తరలిస్తూ కర్నాటక మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. ఈ మద్యంను సమీప గ్రామ పరిధిలో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈ మద్యం విలువ సుమారు 10 లక్షల రూపాయలు వుంటుందని అలాగే పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను సైతం బహిరంగ వేలం నిర్వహించినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపార్లు,ఎక్సైజ్ అడిషనల్ సూపరిటెండెంట్ ఆయిషా బేగం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఎస్ఐ మార్కు వస్తువులు మాత్రమే కొనుగోలు

– జిల్లా పౌరసరఫరాల అధికారి శంకరన్

చిత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త:

వస్తువుల కొనుగోలు సమయంలో ఐఎస్ఐ మార్కు వున్న వాటినే కొనుగోలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి శంకరన్ అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం బిఎస్ఐ జాయింట్ డైరెక్టర్లు సుజాత, రమాకాంత్‌లతో కలిసి విజయవాడ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్వహించిన బిఐఎస్ చట్టం–2016 మేరకు గుర్తింపు పొందిన 458 వస్తువుల కొనుగోలు సమయంలో మోసపోరాదన్న దానిపై నిర్వహించిన అవగాహన సమావేశంలో డిఎస్ఓ శంకరన్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఐఎస్ఐ మార్కు వస్తువులు కొనుగోలు చేసుకొంటే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు వుండవన్నారు. బంగారం కొనుగోలు సమయంలో ప్రభుత్వం సూచించిన యాప్ ద్వారా హాల్ మార్కు పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. ఇలాంటి సమయంలో పాడైన వస్తువులు మార్చుకోవడానికి అవకాశం వుంటుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## స్మశానాల ఏర్పాటుకు ప్రాధాన్యత : కలెక్టర్

చిత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త:



దళితవాడల్లో స్మశానాల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ హరినారాయణన్ తహసిల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ హరినారాయణన్ జెసి వెంకటేశ్వర్, డిఆర్ఓ రాజశేఖర్‌లతో కలిసి మంగళవారం కలెక్టరేట్ నుండి తహసిల్దార్లు, గ్రామ సర్వేయర్లు, విఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు భూపంపిణీ కోసం అసైన్‌మెంట్ భూముల వ్యవహారంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. భూముల రీ-సర్వే కార్యక్రమంను పక్కాగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. స్పందన కార్యక్రమలో వచ్చిన అర్జీలను తహసిల్దారకు పంపడం జరిగిందని వీటిని పరిశీలించి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుండి వివిధ సెక్షన్ల సూపరిటెండెంట్లు, డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

## అన్వేషణ కార్యక్రమం విజేతలుగా కెఇసి విద్యార్థులు

కుప్పంరూరల్, జనవరి 31 ప్రభాతవార్త :



అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సినాప్సిస్ అధ్వర్యంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో జరిగిన అన్వేషణ కార్యక్రమంలో కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అలాగే పలమనేరు మదర్ థెరీసా కాలేజ్ రెండో బహుమతి, మదనపల్లి మిట్స్ మూడో స్థానంలో నిలిచాయి. ఈకార్యక్రమంకు చిత్తూరు జిల్లా నుంచే కాక తమిళనాడులోని కృష్ణగిరి నుంచి సైతం సుమారు రెండువేల మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో కెఇసి వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్, అగస్త్య ఫౌండేషన్ యాజమాన్యం సాయి చంద్రశేఖర్, మహావీర్‌కుమార్, ద్రవిడ వర్సిటీ ప్రొఫెసర్ డా॥ యశోద, మహిమ, భార్గవ్, ఎస్పీ రామలక్ష్మిరెడ్డి, కెఇసి ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, హెచ్ఒడి డా॥ కోదండరామయ్య పాల్గొన్నారు.

## యువగళం నారాతో జతకట్టిన గువ్వల

చౌడేపల్లి, జనవరి 31 ప్రభాతవార్త :



తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర పలమనేరుకు చేరుకొంది. ఈ క్రమంలో ఆపార్టీ చౌడేపల్లి మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి ఆయనతో జతకట్టాడు. ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లోకి తీసుకెళ్ళి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని నారా లోకేష్ ఆదేశించినట్లు గువ్వల రమేష్‌రెడ్డి తెలిపారు. మాజీ సర్పంచు వెంకట్రమణ, తేదేపా యువనాయకులు హరీష్‌రాయల్, పవన్‌కుమార్, ప్రభాకర్, మునివెంకటప్ప, ఆదిరెడ్డి, కళ్యాణ్, జయరామ్ తదితరులు పాదయాత్రలో పాల్గొన్న వారిలో వున్నారు.

## సత్యసాగర్ శర్మ సేవలు అభినందనీయం

కాణిపాకం, జనవరి 31 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానంలో పురోహితులుగా బిజీ.సత్యసాగర్ శర్మ అందించిన సేవల అభినందనీయమని ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు అన్నారు. దేవస్థానంలో సుమారు 50 ఏళ్ళుగా పురోహితుడిగా పనిచేస్తున్న సత్యసాగర్‌శర్మ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈసందర్భంగా స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో సత్యసాగర్ శర్మను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఛైర్మన్, ఈఓలు మాట్లాడుతూ సత్యసాగర్‌శర్మ పురోహితులుగా దేవస్థానంకు అందించిన సేవలను కొనియాడారు. ఈమేరకు ఆయనను దుశ్శాలువతో సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవవరెడ్డి, హేమమాలిని, ఎక్స్ అఫిసియో సభ్యుడు సోమశేఖర్ గురుకుల్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లపై నేడు కలెక్టర్ సమీక్ష

శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలపై వివిధ శాఖల అధికారుల తో, ఆలయాధికారులు, అర్చకులు, సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివా సులు మంగళ వారం వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వరరెడ్డి హాజరౌతున్నారని వివరిం చారు. ప్రతి ఏడాది మహాశివరాత్రికి ముందు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి భక్తులకు అందించాల్సిన సదుపాయాలు, శాంతి భద్రతల పరిరక్షణ, దర్శన ఏర్పాట్లపై సమీక్షించి విధి విధానాలపై చర్చించనున్నారని తెలిపారు. సమావేశానికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరౌతారని చైర్మెన్ శ్రీనివాసులు వివరించారు.

## నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్‌కు ఘన సన్మానం

తిరుపతి(విద్య), జనవరి 31 ప్రభాతవార్త : చిత్తూరు జిల్లా మదనపల్లి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. కాశయను పదవి విరమణ సందర్భంగా నవోదయ స్కూల్‌లో విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

# తిరుపతి డివిజన్

## నగరిలో ఘనంగా కేజే కుమార్ జన్మదిన వేడుకలు

నగరి, జనవరి 31 ప్రభాతవార్త:



రాష్ట్ర వైఎస్సీపీ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, గుంతకల్ ఎన్నికల పరిశీలకులు కేజే కుమార్ పుట్టిన రోజు వేడుకలు నగరిలో మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం టవర్‌క్లాక్ సెంటర్‌కు చేరుకున్న ఆయన వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏజెఎస్ కల్యాణ మండపంలో పుట్టిన రోజు కేక్ కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా కేజేకే ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఆటో డ్రైవర్లకు యూనిఫాం వితరణగా అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్మన్ శాంతి, గౌడ్, ఈశ్వరగౌడ్, రవికుమార్‌గౌడ్, చిదానంద గౌడ్, మునిరత్నం గౌడ్, ఎల్లప్ప గౌడ్, ధనరాజ్‌గౌడ్, సుబ్రహ్మణ్యం గౌడ్, గుంటూరు మేయర్ మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ కోచ్ ఉమాశంకర్‌కి ఘనంగా వీడ్కోలు

తిరుపతి (క్రీడా), జనవరి 31 ప్రభాతవార్త :



తిరుపతి జిల్లా చీఫ్ కోచ్ ఉమాశంకర్ పదవి విరమణ సందర్భంగా సెట్విన్ సిఈఓ మురళికృష్ణ, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏఓ సయ్యద్, చిత్తూరు జిల్లా చీఫ్ కోచ్ బాలాజీ, బాస్కెట్ బాల్ కోచ్ ఉదయ్ భాస్కర్, జిల్లా జూడో సంఘం జెన్ అకాడమి కార్యదర్శి చినేపల్లి కిరణ్ కుమార్, కోచ్‌లు లక్ష్మికరుణ, గోపి, చక్రవర్తి ఆది, ఇందూజ, వినోద్, వైభవ్, హరి, పిడిలు ప్రసన్న, వెంకటముణి, భార్గవి, మునెయ్య, డిఎస్‌ఏ సీనియర్ అసిస్టెంట్ విజయ్ మోహన్, సూర్యకళ, శశికళ, మధు, రాజశేఖర్, హరి, హనుమంతు, మేనేజర్ మోహన్,క్రీడాకారులు ఘనంగా వీడ్కోలు పలికారు.

## భక్తుల సేవకు ప్రాధాన్యత ఇవ్వాలి

శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరుని సేవకు వచ్చే భక్తులకు నారాయణ సేవను అందిస్తే ఎంతో పుణ్యం వస్తుందని అర్బన్ సిఐ అంజూయాదవ్ అన్నారు. మంగవారం శ్రీకాళహస్తీశ్వరాయానికి సమీపంలోని ఓంకార మఠం వద్ద దాతలు అన్నదాన కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా సిఐ అంజూ యాదవ్ వచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడకు వచ్చే భక్తులకు ప్రతి రోజూ దేవస్థానం వేలాది మందికినిత్యాన్న ప్రసాదం ద్వారా భోజన వసతి కల్పిస్తున్నారన్నారు. గత నాలుగు రోజులుగా ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిందన్నారు. దేవస్థానం వద్ద నేడు అన్నదానం ఏర్పాటు చేసినట్లే దాతలు ముందుకువచ్చి శివరాత్రి సందర్భంగా విశేషంగా అన్నదానం ద్వార భక్తులకు వసతి కల్పించాలని కోరారు.

## 2 నుంచి ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ

శ్రీకాళహస్తి,జనవరి 31 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలోని దేవస్థానం టూరిస్టు బస్టాండు సమీపంలో ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రావిళ్ళ కళ్యాణమ్మ మంగళవారం తెలిపారు.ఈ ఆత్మీయ సమావేశానికి సత్యసేవక్, ప్రేమారవిందపూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీచే ఉచిత అంతర్ముఖ యోగ శిక్షణ ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ అందించబడుతుందని వివరించారు. ఈ నెల 2న సాయంత్రం 6గంటలకు ప్రకాష్ కళ్యాణ మండపంలో పరిచయ కార్యయక్రమాలు 6గంటల నుంచి 9గంటల లోపల నిర్వహించబడుతుందన్నారు. ముఖ్యఅతిధి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహిస్తుందన్నారు.

## ప్రతి కుటుంబానికి సురక్షిత నీరందించటమే లక్ష్యం

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 31 ప్రభాతవార్త



ప్రతి కుటుంబానికి సురక్షితనీటిని అందించటమే లక్ష్యంగా జల్ జీవన్ మిషన్ లక్ష్యంగా పని చేస్తుందని వైకాపా ఏర్పేడు మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కుక్కల గుంట పంచాయతీ సారథ్యంలో జల్‌జీవన్ మిషన్,ప్రగతి సంస్థ సారధ్యంలోప్రజలకు అవగాహన కల్పించుటకు చైతన్య సదస్సును ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు హాజరయ్యారు. ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతో గ్రామంలో వనరులు గుర్తించారు.ప్లానింగ్‌ను మ్యాపింగ్ చేసారు.గ్రామంలో రూపొందించుకున్న ప్రణాళికతో ప్రగతిని సాధించటం జరుగుతుందని వివరించారు.ఈ సమావేశంలో రఘునాథ్‌రెడ్డి,శంకర్, సర్పంచ్ కృష్ణయ్య, చిందేపల్లి గ్రామ సర్పంచ్,సుధాకర్, సచివాలయ సిబ్బంది ప్రగతి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు.. వస్తారని..

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి గూడూరు నుంచి అన్ని చోట్ల సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు పర్యవేక్షణ చేసుకుంటూ తొట్టంబేడు, శ్రీకాళహస్తిలోని సచివాలయ పర్యవేక్షణకు వస్తారని ఉదయం మండల అధికారులు, పురపాలక అధికారులు వాట్సాప్‌ల్లో సందేశాలు పంపడంతో హడావుడి చోటుచేసుకుంది.అయితే కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ ఉందంటూ హడావుడిగా వెళ్ళిపోవడంతో హమయ్యా అని అటు అధికారులు ఇటు సచివాలయ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.

## పాదయాత్రలో లోకేష్‌తో పాటు మహిళానాయకురాలు

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త :



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నిర్వహిస్తున్న 'యువగళం' కార్యక్రమానికి ఊహించని రీతిలోస్పందన వస్తుండడం ప్రజలందరికీ తెలిసిందే. ఈసందర్భంగా పలమనేడు నియోజకవర్గ పరిధిలోని బైరెడ్డిపల్లె మండల కేంద్రంలో బిసిలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌తో కలసి శ్రీకాళహస్తికి చెందిన తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి దశరధాచారిలు పాల్గొన్నారు. పాదయాత్రలో నారాలోకేష్‌తో పాటు పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాదయాత్రలో శ్రీకాళహస్తికి చెందిన నాయకులు కాసరం రమేష్‌కూడా పాల్గొన్నారు.

## రామచంద్రాపురం గ్రామంలో కుష్టువ్యాధిపై అవగాహన

తొట్టంబేడు, జనవరి 31 ప్రభాతవార్త :



చేయిచేయి కలిపి కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశంలో హెల్త్‌సూపర్‌వైజర్ కామరాజు మాట్లాడుతూ జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనలో భాగంగా సర్పశర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం ఫిబ్రవరి 13వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈసందర్భంగా మైక్రో బ్యాక్టీరియంలెప్రై అనే సూక్ష్మజీవి కారణమని, దగ్గులు, తుమ్ముల ద్వారా ఇది వ్యాపిస్తుందని ఈవ్యాధి శరీరంలో బయటపడడానికి 5 నుంచి 7సంవత్సరాల వరకు పడుతుందన్నారు. అనంతరం ఇంటింటా తిరిగి పారిశుద్యంపై అవగాహన కల్పించడంతోపాటు పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలోసూపర్‌వైజర్‌భారతీ,ఎఎన్ఎం సుధ, ఆశా కార్యకర్తలకు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వీధిబాలల నిర్మూలనకు సహకరించండి

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త :



సుప్రీంకోర్టు మరియు శ్రీకాళహస్తి సీనియర్ సివిల్‌జడ్జి ఆదేశాల మేరకు న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసి బస్టాండు ఆవరుణలో వీధి బాలల నిర్మూన దినోత్సవం సందర్భంగా న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్, డిపో మేనేజర్ రాజవర్ధన్, కార్మికశాఖాధికారి రంగనాథ్, పారాలీగల్ వాలంటీర్లు ఆర్టీసి సిబ్బంది, ప్రయాణీకులకు అవగాహన కల్పించఆరు. ఈసందర్భంగా న్యాయవాదులు గరికపాటి రమేష్‌బాబు, రాజేశ్వరరావులు మాట్లాడుతూ సమాజంలో అనాధులుగా వీధి బాలలుగా పెరుగుతున్న వారిని గుర్తించి వారికి ప్రాథమిక విద్యాసౌకర్యం కల్పించాలని ఉపాధి చూపాలన్నారు.

## పదిరూపాయలు అదనంగా చెల్లించి ఎక్స్‌ప్రెస్ ప్రయాణించండి!

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 31 ప్రభాతవార్త: ఏపిఎస్‌ఆర్టీసీ విజయవాడ కేంద్ర కార్యాలయం వారి ఆదేశాల మేరకు ఉచిత బస్‌పాసులు,రాయితీ పాసులు కలిగిన విద్యార్థులు పల్లెవెలుగు బస్సులలో మాత్రమే కాకుండా,ఇతర ఎక్స్‌ప్రెస్,మెట్రో బస్సుల్లో ప్రయాణించడానికి ఒక్కసారి ప్రయాణానికి అధనంగా 10 రూ॥లు చెల్లిస్తే సరిపోతుందని ఆర్టీసీ తిరుపతిజిల్లాప్రజారవాణా అధికారి(డిపిటిఓ) తిమ్మాడి చెంగల్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దాం

నగరి, జనవరి 31 ప్రభాతవార్త:



కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలిద్దామని ప్రధానోపాధ్యాయులు కుప్పరాజు అన్నారు. స్థానిక నగరి సౌత్ మండల ప్రాథమిక పాఠశాలలో కుష్టువ్యాధి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన కుష్టు వ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు హుస్సేనమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ కరిమా, ఉపాధ్యాయులు వనజ, రేవతి, ఏఎన్ఎం ప్రమీల, ఆశ కార్యకర్త పవిత్ర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేపు సాయిసుధ ఉచిత కంటి వైద్యశిబిరం

తిరుపతినగరం,జనవరి 31ప్రభాతవార్త:



తిరుపతి తిలక్‌రోడ్డులోని సాయిసుధ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఉచిత కంటివైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సాయిసుధ సూపర్ స్పెషా లిటీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్ళపల్లి సుధా రాణి తెలిపారు. గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు తిలక్ రోడ్డులోని సాయిసుధ కంటి ఆస్పత్రిలో నిర్వహించబడుతుందని, శిబిరంలో షుగర్,బిపి వ్యాధిగ్రస్తులకు రెటీనా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఉచిత సలహాలు,సూచనలు ఇవ్వబడుతందని డాక్టర్ సుధారాణి తెలిపారు.

## జాయింట్ కలెక్టర్‌ను కలిసిన రైతుబజార్ రైతులు

తిరుపతిరూరల్, జనవరి31 ప్రభాతవార్త:



తిరుపతి రైతు బజార్ రైతులు మంగళవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీని మర్యాద పూర్వకంగా కలిసారు. రైతు బజార్‌కు చైర్మెన్‌గా వ్యవహరిస్తున్న జె.సి.ని కలిసి దుశ్శాలవతో సన్మానించారు. రైతు బజార్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జె.సి.కి వివరించారు. దీనిపై జె.సి. స్పందిస్తూ రైతు బజార్ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని జె..సి. భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముచ్చేలి సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులను ఆధరించండి..! : ప్రతాప్ స్వామీజీ

రామచంద్రాపురం, జనవరి 31 ప్రభాతవార్త:



దివ్యాంగులను ప్రేమతో ఆధరించాలని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ అన్నారు. మంగళవారం ఆయన జైపూర్ కృత్రిమ పాదాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో దివ్యాంగులకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. జైపూర్ ఫుట్, యుఎన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ సంయుక్తంగా కృత్రిమ పాదాలను అమర్చుతున్నట్లు తెలిపారు. జిల్లా దివ్యాంగులకు పూర్తి స్థాయిలో పాదాలు అందించడానికి క ృషి చేస్తామన్నారు.

## చేపల చెరువు ద్వారా మున్సిపాలిటీకి పెరిగిన ఆదాయం

వెంకటగిరి, జనవరి 31, ప్రభాతవార్త:



మున్సిపాలిటీలోని చేపల చెరువు ద్వారా రెండు లక్షల రూపాయల ఆదాయం చేకూరినట్లు కమిషనర్ వెంకటరామయ్య తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని 6 చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు వేలంపాట నిర్వహించారు. ఆరు చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు వేలంపాట నిర్వహించగా పోటాపోటీగా వేలంపాటదారులు చేపల చెరువును దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. అమ్మవారిపేట చెరువు అత్యధికంగా రూ. 4.1 లక్షలకు పాడారు. గత సంవత్సరం రూ.2.3 లక్షలు మాత్రమే వేలంపాట ద్వారా చేజిక్కించుకున్నారు. వేలం పాట మొదటిలో కొంత గందరగోళం నెలకొనగా అనంతరం సజావుగా జరిగింది.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

వెంకటగిరి, జనవరి 31, ప్రభాతవార్త:



ఫిబ్రవరి నెల 11వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి అనూష తెలిపారు. వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు మండలాల పరిధిలో సివిల్, క్రిమినల్ కేసులు కక్షిదారులు రాజీపడొచ్చని తెలిపారు. చెక్ బౌన్స్, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ కేసులలో రాజీ పడొచ్చన్నారు. కక్షిదారులు ఈ అవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా భావున్నా రుషి తిరునాళ్లు



వెంకటగిరి, జనవరి 31, ప్రభాతవార్త: పద్మశాలి కులస్థుల ఆరాధ్య దైవమైన భావున్నా రుషి తిరునాళ్ల పట్టణంలో వైభవంగా జరిగింది. 6వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో భావున్నా రుషి కలశ ఊరేగింపు సందర్భంగా ఖడ్గమాల ఆలపించారు. భావున్నా రుషి కలశాలకు ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంలోని బంగారుపేట, పద్మశాలివీధి, మల్లమ్మగుడి వీధి ప్రాంతాల్లో తిరునాళ్ల నిర్వహించారు.

## పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న వ్యక్తికి పరామర్శ

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 31 ప్రభాతవార్త :



పక్షవాతం బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొం టున్న శ్రీకాళహస్తి మండలం తొండమనాడు గ్రామానికి చెందిన డిల్లీబాబును మంగళవారం రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ధైర్యంగా ఉండమని భరోసా ఇస్తూ ఆర్థికసాయం అందించారు.

## నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యాబోధనే లక్ష్యం

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త :



నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యాబోధనే లక్ష్యం గా ఉపాధ్యాయులు పనిచేయాలని జిల్లా సమగ్రశిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎస్.శివశంకరయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని బహదూరుపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులు బోధిసుత్న్న అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటమునిరెడ్డి, సిఆర్‌పి లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ద్రోహి జగన్‌రెడ్డి : టిడిపి నేత కన్నావరం

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అణగారిన వర్గాల ద్రోహి అని తెలుగుదేశం పార్టీ గాండ్ల తెలికుల రాష్ట్ర సాధికార సమితి సభ్యులు కన్నావరం హరిబాబు ఓ ప్రకటనలో విమర్శించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తరచు తన వెనుక ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు ఉన్నారని పేర్కొనడంలో హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎంతమంది ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని తన సలహాదారులుగా నియమించుకున్నారో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలకు పెత్తందారులకు మద్య యుద్దమని తరచూ పేర్కొనడం హాస్యాస్పదం అని విమర్శించారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త



ఫిబ్రవరి 11వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్‌జడ్జి బేబీరాణి అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్‌జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవడానికి సహకరిస్తూ రాబోవు ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్‌అదాలత్ విజయవంతానికి కృషి చేయాలని రాజీమార్గమే రాజమార్గంగా ఎన్నుకుని ఎక్కువ కేసులను పరిష్కరించడానికి అన్నిశాఖల అధికారులు దోహదపడాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో కక్షిదారులను ఒప్పించి అధిక సంఖ్యలో పూర్తిచేయాలన్నారు.

## నేటి నుంచి శ్రీ కావమ్మ మారయ్య తిరుణాళ్లు

పుత్తూరురూరల్, జనవరి 31 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కావమ్మ మారయ్య బుధవారం నుంచి ప్రారంభిస్తున్నారు. ఈ తిరుణాళ్లు 4 రోజుల పాటు నిర్వహించనున్నట్లు శ్రీ కావమ్మ మారయ్య బెస్త సేవా సంఘం(పుత్తూరు) వారు ఓ ప్రకటనలో తెలిపారు. అందు కోసం ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరించారు.

## రాష్ట్రస్థాయి రోల్‌బాల్ పోటీల్లో రాణించిన విద్యార్థులు

పుత్తూరురూరల్, జనవరి 31 ప్రభాతవార్త:



తిరుపతిలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన రోల్‌బాల్ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు మొదటి స్థానం లభించిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అందులో పుత్తూరు పట్టణంలోని గేటు పుత్తూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తెలుగు) విద్యార్థుల్లో పి.నిరంజన్‌సాయి, ఎన్.వి.భరత్‌లు ఉత్తమ క్రీడాకారులుగా జట్టుగా రాణించారని తెలిపారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, వ్యాయామ జయదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు మురళీమోహన్, సుబ్రహ్మణ్యం, రామూర్తిరెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, సులోచన, భారతి, చందీశ్వరిలు అభినందనలు తెలియజేశారు. వీరికి కోచ్ టాలెంట్ స్పోర్ట్స్ అకాడమి వైస్ చైర్మన్ ప్రతాప్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## విద్య మీ పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు పునాది:తహశీల్దార్

చంద్రగిరి, జనవరి 31 ప్రభాతవార్త:



విద్య మీ పిల్లలో ఉజ్వల భవిష్యత్తుకు నాంధి కాగల దని తహశీల్దార్ శిరీషా అన్నారు. మండల పరిధిలోని కొటాల పంచాయతీ, మాదిగవాడలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈసి డిప్యూటీ తహశీల్ధార్ మోహన్ రెడ్డి, సర్పంచ్ గంగులమ్మ, ఆర్ఐ సులోచన, ఎస్ఐ వంశీధర్, పంచాయతీ కార్యదర్శి మధు, విఆర్ఓ గిరి, వాణీశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ ముఖద్వార కోశ క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి

చంద్రగిరి, జనవరి 31 ప్రభాతవార్త:



రొమ్ము క్యాన్సర్, గర్భకోశ ముఖద్వార క్యాన్సర్‌పై మహిళలు తప్పనిరి అవగాహన చెందాలని డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జె.రామాంజనేయులు అన్నారు. ఎస్వీ మెడికల్ కళాశాల సామాజిక వైద్యశాస్త్ర విభాగం, ప్రసూతి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో పిచ్చినాయుడు పల్లిలో మంగళవారం క్యాన్సర్ అవగాహనా సదస్సు నిర్వహించారు. భారత్‌లో ఏటా 1,32,000 కేసులు నమోదవుతున్నట్లు తెలిపారు. ఇందులో 74 వేల మరణాలు చోటుచేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచితవైద్య శిబిరంలో 65 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు, 11 మంది నుండి ప్యాప్ స్మియర్ తీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, డాక్టర్ పవన్‌కుమారి, డాక్టర్ సౌమ్యప్రియ, పి.జి.లు, పారమెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చిపై శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు

చంద్రగిరి, జనవరి 31 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీకృష్ణ జన్మనక్షత్రం రోహిణీ నక్షత్రంను పురస్కరించుకుని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీకృష్ణుడు బంగారు తిరుచ్చిపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఆలయ ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ శ్రీనివాస రావ,, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పోతుగుంటగురవయ్యనాయుడు సేవలు చిరస్మరణీయం

శ్రీకాళహస్తి, జనరి 31 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివంగత పోతుగుంట గురవయ్యానాయుడు సేవలు మరువలేనివని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయ ఆవరణలో గురవయ్యానాయుడు ద్వితీయ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మౌనం పాటించారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకి ఎనలేని సేవలందించిన గురవయ్యనాయుడు లేని లోటు ఎవ్వరు తీర్చలేని



దన్నారు. తన తండ్రి బొజ్జలగోపాలకృష్ణారెడ్డితో ఎంతో సన్నిహితం గా ఉంటూ ఎన్నో సలహాలు, సూచనలు ఇచ్చేవారని పేదలు ఎవ్వరు వచ్చినా సాయం చేసేవారన్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గురవయ్య నాయుడు కుమారుడు పోతుగుంటరాజేష్, వెంకటగిరి మాజీ ఎంఎల్ఏ కురుగుండ్ల రామకృష్ణ, ప్రముఖ పారిశ్రా మికవేత్త గంగా ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతి నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, ముని రాజ నాయుడు, కన్నావరం హరిబాబు, ఉమేష్ రావు, నెమళ్ళూరు సుబ్రమణ్యం (బుజ్జి), ప్రకాష్‌నాయుడు, ప్రసాద్ నాయుడు, బాలా జీరెడ్డి, ప్రవీణ్, భాస్కర్ గౌడ్, భాస్కర్, మణి, వేణురెడ్డి, షాకిరాలీ, డిల్లీబాబు, మాజీ సర్పంచ్ చెత్తమనాయుడు, మహిళా నాయకురాళ్ళు శ్రీలక్ష్మి, ఊహ తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పర్యటనను విజయవంతం చేయండి

-ఫిబ్రవరి 16న నియోజకవర్గంలో
-బొజ్జసుధీర్‌రెడ్డి పిలుపు

శ్రీకాళహస్తి, జనవరి 31 ప్రభాతవార్త :



తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ నిర్వహిస్తున్న 'యువగళం' పాదయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ బొజ్జలసుధీర్‌రెడ్డి నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఊరందూరులోని తన నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన యువగళం పాదయాత్రను విజయవంతం చేయడానికి అందరు కృషిచేయాలని నియోజక వర్గంలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16వ తేదీన తొట్టంబేడు మండలంలోని లక్ష్మిపురం గ్రామం నుంచి యువగళం పాదయాత్ర శ్రీకాళహస్తి నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని ఐదు రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటన ఉంటుందన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో బహిరంగసభ ఉంటుంద న్నారు. ప్రజలు, యువత సమస్యలను తెలుసుకు నేందుకు, అధికారపార్టీ చేస్తున్న అరాచకాలు ఎండగడుతు చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకురావాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినా యుడు, నాయకులు గాలి మురళీనాయుడు, ధనంజయులు నాయుడు, మల్లికార్జున్‌నాయుడు, రవీంద్రనాద్, మునిరాజానా యుడు, ఉమేష్‌రావు,భాస్కర్‌గౌడ్, కామేష్‌యాదవ్, సురేష్, షాకిరాలీ, కాసరం రమేష్, వజ్రంకిషోర్, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకమ్మ నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తనపల్లిలో వధువరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి పెళ్లి కానుక

-పెళ్లి కానుకను వరునికి అందజేసిన సర్పంచ్ సునీత సుబ్రమణ్యంరెడ్డి

తిరుపతిరూరల్, జనవరి31 ప్రభాతవార్త:



చంద్రగిరి నియోజకవర్గంలో నూతన వధువరులను ఆశ్వీరదిస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుకను అందిస్తున్న విషయం తెల్సిందే. తిరుపతిరూరల్ మండలం తనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నల్లమానికాల్వకు చెందిన వరుడి చెవిరెడ్డి పెళ్లి కానుకను గ్రామ సర్పంచ్ కాయం సునీత సుబ్రమణ్యంరెడ్డి అందజేసారు. వధువరులకు పట్టు వస్త్రాలు, వెండి బాసికాలు, వెండి మెట్టెలు, తాళిబొట్టు, శ్రీవారి పెద్దలడ్డు, వడ ప్రసాదం, శ్రీవారి అంక్షింతల అందజేసారు.

## జాతీయ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు మంత్రి ప్రశంస

నగరి, జనవరి 31 ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున నిర్వహించే క్రీడా పోటీల్లో బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైన నగరి వశిష్ట విద్యాలయకు చెందిన విద్యార్థులు కేసీ తేజస్, భానులను క్రికెట్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైన పుత్తూరు మెయిన్ పాఠశాల విద్యార్థి సిద్ధుకు మంత్రి రోజా ప్రశంసలు అందజేశారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయం వద్ద క్రీడాకారులను ఆమె అభినందించారు. జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరచి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్ బాబు, వశిష్ట కరస్పాండెంట్ రాజరాజేశ్వరి, డీఎస్ఏ కోచ్ బాబు, బాల్ బ్యాడ్మింటన్ కోచ్ గోపి, బాబు, పీడీ లోకనాథం, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు తావివ్వకుండా డ్రైవింగ్ చేయాలి

-ఆర్టీసీ డ్రైవర్లకు డిపిటిఒ చెంగల్‌రెడ్డి సూచన

తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 31 ప్రభాతవార్త:



రహదారుల మీద జరుగుతున్న అత్యధిక ప్రమాదాలకు కారణం ప్రధానంగా మానవ తప్పిద మేనని ఏపిఎస్ ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి (డిపిటిఓ) తిమ్మాడి చెంగల్‌రెడ్డి అన్నారు. ఈనెల 27 నుండి ఫిబ్రవరి 2 వరకు జరుగుతున్న రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం నందు జిల్లాలోని వివిధ డిపోలల్లో విధులు నిర్వహిస్తూ ఆక్సిడెంట్లు చేసిన డ్రైవర్లకు ప్రమాద రహిత డ్రైవింగ్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిపిటిఓ చెంగల్‌రెడ్డి డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏటా సుమారు 1 లక్షా 50 వేల మంది తమ అమూల్యమైన ప్రాణాలను రోడ్డు ప్రమాదాలలో కోల్పోవడం జరుగుతోందన్నారు.ప్రమాదాల కారణంగా ఎన్నో లక్షల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోవడమే కాకుండా,తీవ్ర గాయాలతో అంగవైకల్యం పొందడం దురదృష్టకరమన్నారు.జరుగుతున్న ప్రమాదాల విశ్లేషణ ప్రకారం అత్యధికంగా జరిగే ప్రమాదాలకు మానవ తప్పిదమేనని ఆయన స్పష్టం చేశారు.ఉదాహరణకు డ్రైవర్ల అతి వేగం,సరైన నిద్ర లేకపోవడం,నిర్లక్ష్య డ్రైవింగ్,సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,ముందు వెళ్లే వాహనాలను అధికమించేటప్పుడు సరైన ప్రణాళిక లేకపోవడం,జంక్షన్లలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం,మితిమీరిన ఆత్మవిశ్వాసం,ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, సీటు బెల్టు ధరించకపోవడం,మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి వలన అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.ఆర్టీసీలో జరుగుతున్న ప్రమాదాలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏటా సగటున 350 మంది మరణిస్తుంటే,850 మంది వరకు క్షతగాత్రులవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఛీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఎం.భాస్కర్‌రెడ్డి,డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ నరసింహులు,11 డిపోల నుండి ముగ్గురు చొప్పున 33 మంది డ్రైవర్లు,7 మంది సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

## మండలంలో ఒంటరి ఏనుగు హల్‌చల్

-పంటపొలాలను ధ్వంసం చేసిన ఒంటరి ఏనుగు

పలమనేరు,జనవరి 31 ప్రభాతవార్త:



పలమనేరు మండలంలో ఓ ఒంటరి ఏనుగు హల్ చల్ చేస్తుంది. మండలంలోని క్రిష్ణాపురం,ఏటిగడ్డ గ్రామ సమీపంలోని పంట పొలాలపై సోమవారం ఓ ఒంటరి ఏనుగు పంటపొలాలపై దాడులు చేసి భారీగా పంటనష్టం చేసింది.క్రిష్ణాపురంకు చెందిన నాగేష్‌కు చెందిన అరటి,సభాపతికి చెందిన పశుగ్రాసం,కొబ్బరి చెట్లను,ఏటిగడ్డ గ్రామానికి చెందిన పుష్పరాజ్ పొలానికి వేసుకున్న ఫెన్సింగ్‌ను ఒంటరి ఏనుగు ధ్వంసం చేసింది.అనునిత్యం ఏనుగులు పంటపొలాలపై దాడులు చేస్తుంటే అటవీ సమీప రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.రాత్రి సమయాలలో పొలాల వద్దకు వెళ్లాలంటే ఎటువైపు నుండి ఏనుగులు తమపై దాడి చేస్తుందన్న భయంతో భ్రతుకుతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్రకు అన్ని వర్గాల మద్దతు : గాలి భానుప్రకాష్



పుత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు సమాజంలోని అన్ని వర్గాల మద్దతు లభిస్తోందని టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ అన్నారు. అయిదో రోజు పలమనేరు నియోజకవర్గంలో జరిగిన పాదయాత్రలో ఆయన పాల్గొని లోకేష్ వెంట నడిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాదయాత్రలో దారి పొడవునా రైతు కూలీలు, మహిళ, యువత లోకేష్‌ను కలిసి తమ కష్టాలు తెలియజేస్తున్నారని తెలిపారు. వైసిపి పాలనలో నిత్యావసర ధరలు, ఇంటి పన్నులు, కరెంట్ ఛార్జీల పెంపుతో లక్షలాది కుటుంబాలు ఆర్థిక భారంతో సతమతమవుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ధరలు, పన్నులు, కరెంట్ ఛార్జీలను సమీక్షించి తగ్గిస్తామని లోకేష్ హామీ ఇస్తూ ప్రజలకు భరోసా ఇస్తున్నారని తెలిపారు. యువతకు ప్రత్యేక మ్యానిఫెస్టో తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సైకో పాలన పోవాలి, సైకిల్‌పాలనరావాలంటూ యువత పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ లోకేష్ వెంట నడుస్తున్నారని తెలిపారు.

## రైతులకు సత్వరం డబ్బులు చెల్లింపుకు చర్యలు

- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్

చిత్తూరు, జనవరి 31 ప్రభాతవార్త:



జాతీయ రహదారుల నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సత్వరం డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ రహదారుల అభివృద్ధి పిడి కార్తీక్ రెడ్డితో కలిసి జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారులు, బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి భూసేకరణపై ఎన్‌హెచ్ అధికారులు, తహసిల్దార్లతో సమీక్షించారు. ఈ సమావేశంలో చిత్తూరు-తచ్చూరు జాతీయ రహదారికి సంబంధించి రైతులతో మాట్లాడి భూసేకరణ వేగంగా జరిగేలా చూడాలన్నారు. భూములు అందించిన రైతులకు నష్టపరిహారం సత్వరం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్డీఓ డాక్టర్ రేణుక మాట్లాడుతూ తమ నుండి బ్యాంకులకు డబ్బులు పంపడం జరిగిందని అయితే బ్యాంకులు రైతుల ఖాతాల్లో జమ చేయడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి సత్వరం రైతుల ఖాతాల్లోకి డబ్బులు వేసేలా చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు. భూసేకరణ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలన్నారు. ఎక్స్‌ప్రెస్ హైవేకు సంబంధించి ఎదైనా చిన్న సమస్యలు వస్తే వాటిని సత్వరం పరిష్కరించి పనులు వేగవంతం చేయాలన్నారు. రైతులకు సంబంధించి ఎక్కడైనా భూసమస్యలు వుంటే ఆర్డీఓ, తహసిల్దార్లు పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ డాక్టర్ రేణుక, జాతీయ రహదారుల విస్తరణ అధికారులు, సంబంధిత తహసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5నుంచి నూతన పరకామణి భవనంలో కానుకల లెక్కింపు

తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:



శ్రీవేంకటేశ్వరస్వామిని నిత్యం దర్శించు కుని హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను అధునాతన టెక్నాలజీ తో ఉన్న నూతన పరకామణి భవనం లో లెక్కించేందుకు టిటిడి ముహూర్తం ఖరారు చేసింది. ఫిబ్రవరి 5వతేదీ ఆదివారంఉదయం నుంచి శాస్త్రోక్తంగా నూతన భవనంలో పరకామణి జరుగు తుంది. అంతకుముందు ఈ భవనంలో పుణ్యాహవచనం, గోమాత ప్రవేశం, గోపూజ, సుదర్శనహోమం నిర్వహిస్తారు. సుమారు 23కోట్లు రూపాయలు విరాళాలతో కర్నాటక బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ సహాయంతో నాలుగు బ్లాకుల్లో కొత్త భవనం నిర్మాణం జరిగింది. 2022 సెప్టెంబర్ 28న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీన్ని ప్రారంభించిన విషయం విదితమే. ప్రస్తుతం పలు అభివృద్ధి పనులు పూర్తవ్వడంతో అన్ని హంగులతో 5వతేదీ నుంచి చిల్లరనాణేలు, నోట్లు లెక్కింపు చేయనున్నారు. ఈ పరకామణి భవనం ముందుభాగంలో కానుకలు లెక్కించే ప్రక్రియను భక్తులు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు అమర్చారు.

## మహనీయుల అడుగుజాడల్లో నడిచి

-దేవుని కృపకు పాత్రులు కావాలి :మెట్లోత్సవంలో సుగుణేంద్రతీర్థస్వామి

తిరుమల,జనవరి 31ప్రభాతవార్తప్రతినిధి:



హిందూ ధర్మంలో ఎందరో మహనీయులు కాలి నడకన వేకువ జామున తిరుమలకు చేరుకుని దేవదేవుని దర్శనం చేసుకుని పునీతుల య్యారని, అలాంటి మహనీయుల అడుగు జాడల్లో నడిచి ప్రతి ఒక్కరూ దేవుని కృపకు పాత్రులు కావాలని ఉడిపి పుత్తిగె మఠాధిపతి సుగుణేంద్రతీర్థస్వామి పిలుపునిచ్చారు. ఇక్కడ శిక్షణ పొందిన భజనమండళ్ళ కళాకారులు తమతమ ప్రాంతాలకు వెళ్ళి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణ ఇస్తారని తెలిపారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం మంగళవారం వేకువజామున అలిపిరి పాదాలమండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా తిరుమలకు చేరుకున్నారు. మెట్లపూజ చేస్తూ భజనమండళ్ళ కళాకారులు తిరుమలకు రావడంతో గోవింద నామంతో తిరుమల మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆనందతీర్థాచార్య, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు,మహారాష్ట్ర ప్రాంతాల నుంచి 3,500మంది కళాకారులుతిరుమల గిరులను అధిరోహించారు.

## ప్రజల సంక్షేమానికి పని చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి : ఎమ్మెల్యే

కేవీబీ పురం, జనవరి 31 ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేసే నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అటువంటి నాయకుడిని మరలా మనం ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. మండలంలోని కోటమంగాపురం, కొత్త యాదవ పురం, కోట మంగాపురం గిరిజన కాలనీ, కోట మంగాపురం ఎస్సీ, ఎస్టీ కాలనీ, ఎగువ పుత్తూరు ఎస్సీ, ఎస్టీ కాలనీ, ఎగువపుత్తూరు గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం ఎంపీడీవో ఆనందరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని మండల ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఇంటింటి ముందు పూలదండలతో స్వాగతం పలికారు. కొత్త యాదవ్ పురంకు రోడ్డు వేయాలని కోటమంగాపురం ఎస్సీ కాలనీకి పక్కా గృహాలు మంజూరు చేయాలని, ఆగిపోయిన సిమెంటు రోడ్డును పూర్తి చేయాలని తెలిపారు. పింఛన్ కోసం ఎదురుచూస్తున్నానని తాను ఒంటరి మహిళలు ఉన్నా నాకు పింఛన్ ఇవ్వడం లేదని దళితవాడలోని నీలా అనే మహిళ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చింది. భూ సమస్యల పరిష్కరించాలని ఒక గృహాలు బిల్లులు మంజూరు చేయాలని పలువురు సమస్యలతో ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం మన భారతదేశంలోని ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాడని మరలా అటువంటి వ్యక్తి మన యువ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరలా 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా గెలిపించి చూడాలని ఎమ్మెల్యే ప్రతి ఇంట తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్, జడ్పీటీసీ టి.మునెమ్మ, సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు సరస్వతి, దేరాల శ్రీనివాసులు, రాష్ట్ర హిస్టరీ అకాడమి డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ పాడి వసంతలాల్ బాబుయాదవ్, రాష్ట్ర ముదిరాజు సంఘం డైరెక్టర్ తెరణి ధనంజయరెడ్డి, మండల బీసీ సంఘం నాయకులు అగ్రహారం హరిబాబురెడ్డి, మైనారిటీసెల్ అధ్యక్షుడు హుస్సేన్ భాయ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బి.అరుణ్, మండల యూత్ అధ్యక్షులు జగదీష్, బాబు, రాయపేడు హరి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గౌనిపురం, రాము, మంగాపురం సర్పంచ్ కాటా తిరుపాల్ యాదవ్, ఎంపీటీసీ మేరవాల మునికాంతయ్య, తాటిపర్తి దశరథరామిరెడ్డి, తహసీల్దార్ ద్వారకనాథరెడ్డి, ఎంపీడీవో రామచంద్రయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి, హౌసింగ్ టీఈ ఏపీవో కుమారస్వామి, ఏపీఎం, వీఆర్‌వో మునిభాస్కర్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్లకు ఒక్కరూపాయి నిధులిచ్చారా

- తెదేపా రాష్ట్ర వన్నియకుల క్షత్రియ సాధికార సమితి కన్వీనర్ రాజు
- బిసిలకు అండగా నిలిచింది చంద్రబాబే.. వైకాపాది కుల రాజకీయాలు !!

కుప్పంరూరల్, జనవరి 31 ప్రభాతవార్త :



రాష్ట్రంలో బిసిలకు ఏదో మేలు చేస్తున్నట్లు 56 కార్పోరేషన్లు ఏర్పాటుచేసిన సిఎం జగన్‌రెడ్డి ఏ కార్పోరేషన్‌కు అయినా ఒక్కరూపాయి నిధులిచ్చారా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వన్నియకులక్షత్రియ సాధికార సమితి కన్వీనర్ జిఎంరాజు, నేతలు కాణిపాకం వెంకటేష్, రవి, చంద్ర, మురళి, రమేష్, గోవిందప్ప, నాగరాజు తదితరులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తొలినుంచి బిసిలకు వెన్నముకగా నిలుస్తోంది చంద్రబాబేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో వన్నెకుల క్షత్రియుల కమ్యూనిటీ హాలు మంజూరు చేయగా ఇంతవరకు వైకాపా నేతలు ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లకు ప్రజాదరణ లేదని వైకాపా నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. కులరాజకీయాలు చేస్తోంది వైకాపా నేతలేనన్నారు. వన్నియకుల క్షత్రియ సంఘంకు నాలుగు మండలాల్లో అధ్యక్షులను నియమించుకుంది ఎవరని ప్రశ్నించారు. కులాన్ని పార్టీలపరంగా వైకాపా నేతలు విభజించడం భావ్యం కాదన్నారు. బిసిలకు గతంలో చంద్రబాబు అమలు చేసిన ఆదరణ పథకాన్ని అటకెక్కించారన్నారు. బిసిలకు వైకాపా పాలనలో అన్ని విధాలా అన్యాయం జరిగిందన్నారు. నారా లోకేష్ ఎవర్నీ కించపరచే విధంగా మాట్లాడలేదన్నారు. సమావేశంలో నేతలు సుబ్బు, అశోక్, నామాలప్ప, వెంకటేష్, గణేష్, పార్థ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు ఫెడరేషన్‌లు ప్రవేశపెట్టిందే టిడిపి ప్రభుత్వం!

-టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం



తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 31 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా బిసిలకు ఫెడరేషన్‌లు ఏర్పాటు చేసింది 1989లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావని టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం కొనియాడారు. మంగళ వారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన సోమవారం పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన జగనన్న 'చేదోడు' కార్యక్రమంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు చేసిన మోసాలపై వాస్తవాలను వెల్లడించారు. రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులు 10 లక్షలు,రజకులు 15 లక్షల జనాభా,అదే స్థాయిలో దర్జీలు ఉన్నారన్నారు. నాయి బ్రాహ్మణుల్లో క్షురకులుగా లక్షమందికి పైగా ఉంటే అందులో 47 వేల 530 మందికి,రజకులకు 15 లక్షల మందికి గాను 1 లక్ష 14 వేల 661 మందికి చేదోడు పథకం ఇవ్వడం బిసిలకు న్యాయం చేయడమెలా అవుతుందో జగన్‌రెడ్డి చెప్పాలన్నారు. పట్టణాలు,నగరాల్లో ఉండే చేతివృత్తులు చేసుకునే నాయి బ్రాహ్మణులను,రజకులను స్ట్రీట్ వెండర్స్‌గా నమోదు చేసుకోవాలని ప్రభుత్వం చెప్పడం, ఆ సర్టిఫికెట్‌ను మూడు రోజుల్లో తెచ్చుకోమనడం దారుణమన్నారు. ఈ సమావేశంలో గాండ్ల,తెలక రాష్ట్ర కమిటీ సభ్యుడు జగన్నాథం,రజక పార్లమెంట్ కన్వీనర్ అశోక్,తిరుపతి పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్,వడ్డెర పార్లమెంట్ కన్వీనర్ కోనంగి శ్రీరాములు పాల్గొన్నారు

## మంత్రి ఆర్కె రోజాను సత్కరించిన సెట్విన్ సిఈఓ మురళీకృష్ణ

తిరుపతి (క్రీడ), జనవరి 31 ప్రభాతవార్త



: రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి ఆర్కె రోజాకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, కేంద్ర సభ్యురాలిగా నియామకం అయిన సందర్భంగా సెట్విన్ సిఈవో డా. వి. మురళీకృష్ణ ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కె రోజా మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడా రంగంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం ఇందుకు నిదర్శనమని ఇందుకు అన్ని విధాల ప్రోత్సాహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అభినందనీయులని తెలిపారు. దేశంలోని రాష్ట్రాలలో కేవలం ఐదు రాష్ట్రా శాఖ మంత్రులకి అవకాశం లభించిందని అందులో మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అరుదైన అవకాశం రావడం రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న క్రీడా విధానమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ మేనేజర్ మోహన్, రాయలసీమ కాలేజీ సంస్థ చైర్మన్ ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-పైడిపల్లిలో గడప గడపకు కార్యక్రమంలో ఎంపిపి మోహిత్‌రెడ్డి

తిరుపతిరూరల్, జనవరి 31 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గడపకు సంక్షేమం అందించడమే ధ్యేయమని తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం పైడిపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోహిత్ రెడ్డి గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమాన్ని, ఇప్పటివరకు అందిన సంక్షేమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ విష్ణు స్పందన, ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి, వైకాపా నాయకులు గోవర్ధన్‌రెడ్డి, చంద్రమౌళిరెడ్డి, ఎంపిడిఓ వెంకటనారాయణ, ఇవోపిఆర్డీ నీలకంఠశ్వరరెడ్డి, గ్రామస్తుడు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

# చిరుధాన్యాల సాగు, వినియోగం పై అవగాహన

పిచ్చాటూరు, జనవరి 31 ప్రభాతవార్త :



పిచ్చాటూరు మండలంలోని ముదుయురు గ్రామంలో మంగళవారం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం పురస్కరించుకుని చిరుధాన్యాల సాగు, వినియోగం పై గుంటూరు వ్యవసాయ కమిషనరేట్ నుంచి డిడిఎ వెంకటేశులు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం సజ్జలు వేసుకున్న రైతులకి హెక్టార్‌కి విత్తన శుద్ధి మందులు, ఇతర పురుగు మందులు సబ్సీడిలు ఇస్తామని, వంద శాతం సివిల్ సప్లై ద్వారా బై ప్యాక్ ఉంటామని అన్నారు. ఇదే కాకుండా ప్రధాని ఇంటర్నేషనల్ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం ద్వారా మనకి చిరుధాన్యాలు ఎక్కువ పండించిన ఎడల మనకి గిట్టుబాటు ధర అధికం వస్తుందని, ఒక ఎకరా వరి వేసుకునే నీటికి నాలుగు ఎకరాలు చిరుధాన్యాలు పండించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ముదుయురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉండు విద్యార్థులకు చిరుధాన్యాలు వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023 ప్రకటించిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ నెల 28లో ఒడిస్సా భువనేశ్వర్ నుంచి చిరుధాన్యాలు ఎగుమతి దుబాయ్‌కి చేయడం జరిగిందన్నారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాలు 1970లో చాలా ప్రాముఖ్యత ఉందని చిరుధాన్యాలు ముఖ్యంగా ఆరు ఉన్నాయని అవి కొర్రలు, సాములు, వరిగా, రాగి, సజ్జలు, జొన్న మోనోక్రాప్ అంటే పంట నిరంతరం వేసుకోవడం వల్ల ఎక్కువ పురుగు మందు ఎరువులు వాడుతూ వుంటారు. దీనివల్ల అనారోగ్యానికి బలవుతారని అందుకు ఒక క్రాప్ వేసుకున్న తర్వాత చిరుధాన్యాలు వేసుకునే ఎడల భూసారం పెరుగుతుందని చీడపీడలు కూడా తగ్గుతుందని వివరించారు. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు మే, జూన్‌లో సజ్జలు విరివిగా చల్లుకోవాలని మీ ధాన్యాన్ని మేమే కొనుగోలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఎంఏఎస్ రావు, వేణుగోపాల్, సుధ, ఏవో శీను, రాస్ కెవికె శాస్త్రవేత్త దివ్య, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.